క్రొత్తమాస్టారు

"ఇదేనండయ్యా! మీక్లాసు"

"సరే, ఆ అటెండెన్సు రిజిష్టరిటిచ్చి నువ్విక వెళ్లు" అని సాగనంపాడు క్రొత్తగాజేరిన యల్. టి. హనుమంతరావు తనకు తన తరగతిని చూపటానికివచ్చిన ప్యూను నరసయ్యతో ప్యూను ఆ రిజిష్టరిచ్చి క్రొత్తమాస్టారొచ్చేసరికి పిల్లలు న్నారో లేదో అని క్లాసులోకి ఒక్కసారి తొంగిచూచి వెళ్లిపోయాడు

తమకు క్రొత్తమాస్టారు వస్తున్నారని అంతకుముందే పనికట్టిన ఆ క్లాసు విద్యార్థులంతా సిద్ధంగావున్నారు ఎప్పుడు మాస్టారు తమతరగతిలో అడుగుపెడతారా, ఎప్పుడు తామంతకుముందే నిర్ణయించుకున్న ప్రకారం పీలైనంత అధికంగా గోల చేసి ఆనందిద్దామాఅని. ఇంతలో మాస్టారు క్లాసులో అడుగుపెట్టటమూ 'అరె! క్రొత్తమాస్టారు' 'అరె! క్రొత్తమాస్టారు' అనే అరుపులూ, కూర్చున్న బల్లలనూ, ముందున్న డస్కులనూ వివిధరకవాయిద్యాలుగా వుపయోగించటమూ జరిగిపోయింది. ఆ మాస్టారుకూడా ఇదంతా ఇట్లాజరుగుతుందని ముందేపనికట్టినవారికి మల్లే ఏవిధమైన తొట్రుపాటు, చిరాకుచూపకుండానే వెళ్ళి గద్దెనెక్కి, తమ నియమితస్థానంలో కూర్చున్నారు.

తామనుకోనివిధంగా జరగటంవల్ల క్లాసంతా ఒక్కనిమిషం నిశ్శబ్దమైంది. ఇంతలోనే వెనకబల్లమీదలేదు బల్లపనులలో నుంచి వ్రేలితోమీటినశబ్దం 'బర్.. బర్. 'మంది. దాంతోమళ్లాక్లాసు 'సైలెన్స్' 'సైలెన్స్' అనేఅరుపులతో నిండిపోయింది మరొక్కనిమిషం. అప్పటికీ మాస్టారి నోటినుండి ఒక్కమాటకూడా రాకపోయేసరికి చాలా ఆశ్చర్యపోయారు విద్యార్థులంతా క్రమంగా నిశ్శబ్దం దానంతటదే ఏర్పడింది "చెబితేమోరా" అందింతలో ఒకగొంతు "మూగకూడా నేమోరా కొంపతీసి" అందిమరొకగొంతు "అయితే ముందుగా మూగభాష నేర్చుకొని మరీ రావా లేమోరా మన మీ క్లాసుకి, పొరా

జరు

లర్థంకావాలంటే" అన్నాడు మరొక విద్యార్థి. తన భాగానికి ఎక్కువమాటలు రావటంవల్ల చివరి విద్యార్థి బయటపడిపోయాడు. అయినా క్రొత్తమాస్టారేమీ అనకుండా అతనివంకచూసి చిరునవ్వు నవ్వారు

దాంతో అదిరిపోయారు విద్యార్థులంతా 'నిండుకుండ తొణకదంటారు ఆ బాపతేనేమో ఇదికూడా ఉన్నట్టుండి పీకపట్టుకుంటాడేమో. అయినా ఈ క్రొత్తమనిషి తత్త్వం కొంతవరకు తెలిసేవరకైనా జాగ్రత్తగావుండాలి అని యెవరికివారే—అంతా—నిర్ణయించుకొన్నారు

ఇక ఆ క్రొత్తమాస్టారి విషయంకూడా అట్లాగేవుంది. ఇదేట్రెయినింగై క్రొత్తగా జేరటం. క్లాసును మెయిన్‌టెయిన్ చేయగలుగుతానో లేదోఅని. ఎట్లాగైనా మొదటిరోజునే కనుక క్లాసును లోబరచుకొని, పిల్లలకు తనమీద సదభిప్రాయంకలిగేటట్లు చూసుకుంటే ఇకముందు ఫరవాలేదు. కాబట్టి తనశక్తిసామర్థ్యాలన్నీ వుపయోగించి యేదోవిధంగా ఆరోజునే విద్యార్థుల్ని తనకులోబరచుకోవాలి.

ఆవిధంగా నిర్ణయించుకొన్న క్రొత్తమాస్టారు తరగతిలోని పిల్లల్నందర్నీ-వరుసగా-ఒక్కసారి నిదానంగా, చూచి అటెండెన్సు తెరిచారు. రెండుమూడుపేర్లు పిలిచారో లేదో.

"నెంబర్లు పిలవాలిసార్" అన్నాడు వెనుకనుంచి గోపాలం.

"పేర్లూ పిలవచ్చోయ్" అన్నారు మాస్టారు

"మాకు మా నెంబర్లు తెలుసుకదండీ" అన్నాడు మరొకవిద్యార్థి.

గోపాలానికి అండగావుంటుందని.

"అయితేమీకు మీపేర్లుతెలియవా?" అన్నారు మాస్టారు చిరునవ్వుతో

"మా మాస్టర్లందరూ నెంబర్లతోనే పిలుస్తారుసార్" అన్నాడుమళ్ళీ గోపాలమే

యెట్లాగైనా తమమాటనెగ్గించుకొని మేస్టార్ని మొదటిరోజే తమకు లొంగదీసుకోవాల్నే వుద్దేశంతో

"కాని నేను పేర్లతోనే పిలుస్తాను" అన్నారు నిశ్చలంగా మొదటిరోజేపిల్లల్ని తనకులొంగదీసుకోవాలనే వుద్దేశంతో వున్న మాస్టారుకూడా

"నెంబర్లు పిలుస్తేనే జవాబిస్తాం" అంది అవ్యక్తకంఠ మొకటి వెనుకనుంచి చివరి వూపుగా.

"పేర్లు పిలుస్తే జవాబియ్యనివారెవరో బయటకువెళ్ళొచ్చు నా అభ్యంతరమేమీ లేదు" అని కాసేపాగి పేర్లు పిలవటంతో క్లాసులో కొద్దిగా అలజడికలిగిందిగాని మళ్ళీ అది దానంతటదే సర్దుకుంది మాట వరసకైతే అన్నారుగాని పేరుకు జవాబియ్యకుండా బయటకు నడచినవారెవరూ లేరు.

తనమాట క్రొత్తమాస్టారివద్ద మొదట్లోనే విఫలమైనందుకు గోపాలంకొద్దిగా బాధపడ్డాడు. అయినా 'ఆదిఅపజయం అంతిమ విజయానికి ఆదిసోపానం' అన్న నవీనసిద్ధాంతం తనపట్లే నిజమౌతుందేమో అన్న ఆశకొద్దీ మరొక అవకాశంకోసం ఎదురుచూడసాగాడు ఇంతలో మాస్టారు తాను తరువాత క్లాసునుంచీ లెక్కలు చెప్పటం ప్రారంభిస్తాననీ, ఆనాటికి మాత్రం చిన్నపరీక్షవుందనీచెప్పి యేవో నాలుగులెక్కలిచ్చారు. సరే, ఆపిరియడ్

(37-వ పేజీ చూడండి)

౩౭ సంవత్సరముల అనుభవముగల
రెడ్డి అండ్ కో., వారి
(రిజిష్టర్డు)
కుష్ఠు, బాల్లి, సుఖ రోగోది
చికిత్సలకు నేడే సంప్రతించండి.
నకలుమందులు చూసి మోసపోకుడు
అన్నిభాషలలో కేట్లాగు ఉచితము.
హెడ్ ఆఫీసు: రెడ్డి అండ్ కో.,
గోపాలపురం.
(తూర్పుగోదావరి)
బ్రాంచిలు:- నెల్లూరు, బెజవాడ, రాజమండ్రి
సికింద్రాబాద్, విశాఖపట్నం, బరహంపురం
మొదలగు పట్టణములలో.

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గీరిజా & కో., రాజమండ్రి

క్రొత్తమాస్టారు

(18-వ పేజీ తరువాయి)

అయ్యేసరికు అందరిదగ్గరా పేపర్లు తీసుకొన్నారు. అందులో ఒకకాగితంమీద

వి. గోపాలం.
జిల్లాపరిషత్తు,
ప్రభుత్వపాఠశాల,
నూజివీడు రాయణపురం,
విజయవాడ,
విజయవాడతాలూకా,
కృష్ణాజిల్లా,
ఆంధ్రరాష్ట్రం,
హిందూదేశం,
ప్రపంచం.

అనివున్న చిరునామాపేపర్ని చూచి కొద్దిగా నవ్వుకొని ఆ కాగితం చేతితో పట్టుకొని 'ఎవరీ వి. గోపాలం' అని అడిగారు. పనక చెంచీమీదనున్న గోపాలం లేచి 'నేనేనండీ' అన్నాడు.

"ఇటురారోయ్! ఒకసారి"

గోపాలం మాస్టారి కుర్చీదగ్గరకువెళ్లాడు. గోపాలం తనకాగితంమీద యేమిజ్ఞాపకాలో తెలిసిన తదితర విద్యార్థులంతా యేమిజరుగుతుందో అని ఆత్రంతో చూస్తున్నారు. అదీకాకుండా క్లాసుకంతటికీ గోపాలమే నాయకుడు. ఇప్పుడు క్లాసు జయాపజయాలంతా అతని ఒక్కడిమీదే ఆధారపడి వున్నాయి. అతడు మాస్టారికి యేదోవిధంగా సమాధానంచెప్పి ఆయన్నుంచి మాటేమీ పొందకుండావుంటే ఫరవాలేదు. విజయం తనదే. అట్లాకాకుండా గోపాలం కనక మాటపడ్డాడా ఇక మాస్టారిదేవిజయం. ఆయన తమ తరగతినంతా లోబరచుకున్నట్టే. అందువల్లవాడ్డారి సంభాషణా విధానాన్ని జాగ్రత్తగా విశాలని-నూదిపడితే వినపడేటంత-నిశ్శబ్దంగా వున్నారు అంతా కూడా.

"ఈపేరు నీదేకదూ!"

"అవునండీ"

"ఏదీ దానిమీద నువ్వువ్రాసిన పేరూ, అది చదువు ఒక్కసారి, అందరూ వింటారు."

" ....."

"చదవవోయ్! నువ్వు వ్రాసింది నువ్వు చదవటానికేం?" కనక, గోపాలం చదివాడు.

"నీ వెవరబ్బాయివోయ్"

"డాక్టరు రామారావుగారబ్బాయినండీ"

"అదేమిటోయ్!! అట్లా చెప్పావు?"

" ... "

"మీ అమ్మగారి పేరేమిటి?"

"రమణమ్మగారు"

"మీ అమ్మమ్మగారి, తాతగారి, ముత్తాతగారి... మొదలైన మీద పూర్వీకుల ఇంచుమించు మీ చివరి యే మూడుతరాల వారి పేర్లు చెప్పుతుంటూ వచ్చి చివరకు వారివారి పుత్రుడనని చెప్పకోవాలిగాని, ఒక్కసారిగా డాక్టరు రామారావుగా రబ్బాయినంటే చాలుతుందటోయ్?"

"అదేమిటండీ? మీరు మా తల్లిదండ్రుల విషయం తెలవటం కాస్త్యం కాదు" అన్నాడు గోపాలం కొద్దిగా చిన్నబుచ్చుకున్న ముఖంతో.

"అవునవును" "మాస్టారు మాట్లాడిందంతా విత్ డ్రా చేసుకోవాలి" అని పనక నుంచి అరుపులు బయలుదేరాయి. అప్పుడే గంటకూడా కొట్టడమైంది. మాస్టారు కుర్చీలోంచి లేచి నిలబడ్డారు. పిల్లలుకూడా లేచి గుసగుసలాడుతున్నారు. అప్పుడు "ఫుస్! ... ఇటుచూడండి ఒక మాట!

నేను మాట్లాడిన విషయంలోని ఒక్క మాటను కూడా విత్ డ్రా చేసుకోవలసిన అవసరం నాకేమీ కనపడటంలేదు. విత్ డ్రా చేసుకోనుకూడా. మీ రంతా బాగా ఆలోచించుకొని, ఏదో ఒకటి నిశ్చయించుకొని నా వద్దకువచ్చి మాట్లాడండి. అని చకచకా వెళ్లిపోయారు మాస్టారు.

"అటెండెన్స్ వేసేటప్పుడూ అంతే. ఇప్పుడు ఆయన అన్నమాటల్ని విత్ డ్రా చేసుకొన మన్నప్పుడూ అంతే... ఇంత మందిమి కలిసి గోలచేసినా అంత మొండిగా జవాబు చెప్పాడే!! కరోడా లాగానే వున్నాడురా" అని వాళ్లల్లో వాళ్లే నిర్ణయించుకొని ఎవరికివారే వారివారి మనసుల్లో క్రొత్తమాస్టార్ని తమ క్లాసులో బరచుకోలేదనే నిర్ణయానికి వచ్చేశారు.

"ఏరా! గోపాలం మన పప్పులు క్రొత్త మాస్టారి దగ్గరేమీ వుడికేటట్టు కనపడటంలేదే" అన్నాడు కొద్దిగా నిజాయితీగల శేఖరం.

"ఆ! అయినా క్రొత్తమాస్టారు చాలా మంచివారురా మంచి సమర్థులు కూడా" అన్నాడు గోపాలం లేని వుత్సాహం తెచ్చుకొని.

"అవునులే, కాకపోతే అసమర్థుడికి మన క్లాసు లాంగిందంటే మనకే కదురాపరువు తక్కువ కాబట్టి తప్పని సరిగా అట్లాగే చెప్పుకోవాలిలే ఏమంటావ్"

" . . "

★

గనోక్వెస్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

నపుంసకతైలం
అంగ నరములు బలహీనతనుండి చిన్నదైన, తిర్గి యథాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 45 యేండ్ల ప్రఖ్యాతి చెందినది
1 సీసా రూ 10/కల్దార్ల్ వి పి రూ 1-0-0
ఆర్డరుతో రు 1/- పంపవలెను
డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్
సులకపేటబిల్డింగ్స్,
హైద్రాబాద్, దక్కన్.